శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## వవ్వేరు బ్యాంకు చైర్మెన్ సూరా రాజీనామా



**బుచ్చి జనవరి 17 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం వవ్వేరు బ్యాంకు చైర్మన్ సూరా శ్రీనివాసులురెడ్డి బ్యాంకు చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పది సంవత్సరాలు బ్యాంకు చైర్మన్‌గా కొనసాగానని ప్రస్తుతం తనపై వస్తున్న కొన్ని ఆరోపణల నేపద్యంలో రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. 2013లో వవ్వేరు బ్యాంకు చైర్మన్‌గా అయ్యేందుకు సహకరించిన అన్ని పార్టీల నాయకులకు, కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. పది సంవత్సరాలలో వవ్వేరు బ్యాంకును అన్ని విధాలా అభివృద్ధి చేశానని ఆయన తెలిపారు. 2013లో 70 లక్షల రూపాయాల ఆదాయంలో ఉన్న బ్యాంకు ప్రస్తుతం 4 కోట్ల రూపాయాల ఆదాయంలో ఉందని తెలిపారు. బ్యాంకుపైన కమ్యూనిటీహాల్, బ్యాంకు ఆవరణకు ప్రహారిగోడ, బ్యాంకు వెల్‌వేషన్, బ్యాంకులో ఎరువు గోదాములు ఏర్పాటు చేశాను. అప్పట్లో బ్యాంకు సెక్రటరీగా వున్న దొడ్లరమణయ్యయాదవ్, ప్రస్తుతం ఉన్న శీనన్న అందరు సహకరించారు. రైతులందరికి పార్టీలకు అతీతంగా రుణాలు మంజూరు చేశాం. ఎలక్టడ్ పర్సన్‌గా, త్రిసభ్య కమీటి చైర్మన్‌గా కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సహాకారంతో చేయడం జరిగింది. పది సంవత్సరాల బ్యాంకులో నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. నేను పార్టీలకు అతీతంగా మొదటి నుండి కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డితోనే ఉన్నాను. ప్రస్తుతం కూడా అలాగే కొనసాగతానని ఆయన తెలిపారు. నా రాజీనామ వెనుక ఎటువంటి ఒత్తిళ్ళు లేవని అన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్‌నాయకులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, మైనార్టీ నాయకులు షేక్ అల్లాబక్ష్, కౌన్సిలర్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, కోవూరు మురళీ, శ్రీహరి, కోవూరు మార్కెటింగ్ డైరక్టర్ జొన్నవాడ ప్రసాద్, పెనుబల్లి సర్పంచ్ ఓడా పెంచలయ్య, నాగాయగుంట సర్పంచ్ రాజశేఖర్, నాగిరెడ్డి ద్వారకనాద్‌రెడ్డి, పంచేడు నాయకులు శాఖరన్న, మాలకొండారెడ్డి, సుబ్బారెడ్డి, పలువురు వైసిపి నాయకులు, సూరా అభిమానులు పాల్గోన్నారు.

## జగనన్న ఇళ్ళ లేఅవుట్లను పరిశీలించిన ఆర్డీవో



**కావలి, జనవరి 17 ప్రభాతవార్త** కావలి పట్టణ మున్సిపాల్టీ పరిధిలోని ముసునూరు జగనన్న మెగా లేఅవుట్, మద్దూరుపాడు, బుడమగుంట జగనన్న లేఅవుట్లను కావలి ఆర్డీవో, మున్సిపల్ స్పెషలాఫీసర్ కె.శీనానాయక్ మంగళవారం పరిశీలించారు. ఇళ్ళ నిర్మాణాల పరిస్థితిపై వివిధ శాఖల అధికారులతో అక్కడికక్కడ సమీక్షించారు. జగనన్న ఇళ్ళ నిర్మాణాలను వేగవంతం చేసి లక్ష్యాలను సాధించాలని వివిధ శాఖల అధికారుల్ని ఆదేశించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాకరంగా చేపట్టిన జగనన్న ఇళ్ళ నిర్మాణాలలో ఏ మాత్రం అలసత్వం చోటుచేసుకున్నా చర్యలు తప్పవని హెచ్చరికలు చేశారు. ఆర్డీవో వెంట కావలి మున్సిపల్ కమిషనర్ బి.శివారెడ్డి, హౌసింగ్ ఇఇ, హౌసింగ్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## గిరిజన మహిళా సర్పంచుకు కుర్చీ కూడా ఇవ్వరా?



**నెల్లూరుటౌన్, జనవరి 17, ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లా ఆత్మకూరు మండలం అప్పారావుపాళెం గ్రామ గిరిజన మహిళా సర్పంచు సోమాకుమారికి కనీసం కూర్చునేందుకు కుర్చీ కూడా ఇవ్వరా? మరీ ఇంత అన్యాయమా? అంటూ ఆంధ్రప్రదేశ్ యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు కె.సి.పెంచలయ్య తన ఆవేదనలో వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లా కేంద్రమైన నెల్లూరు నగరంలోని వెన్నెకలంటి రాఘవయ్య భవనంలో ఆయన సర్పంచు సోమాకుమారితో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గిరిజన సర్పంచును ఇంత దారుణంగా అగౌరవపరిచేలా వ్యవహరించిన పంచాయతీ కార్యదర్శి నరసింహులును వెంటనే సస్పెండ్ చేయాలని, సర్పంచును వేధింపులకు గురి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ఎంపీపీ వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులును ముద్దాయిలుగా చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. సర్పంచును స్థానిక నాయకులు, కొందరు అధికారులు వేధింపులకు గురి చేస్తూ ఆమెకు కేటాయించిన కార్యాలయంలో కనీసం కుర్చీ కూడా ఇవ్వకుండా అవమానపరుస్తున్నారని ఆరోపించారు. దీనిపై సర్పంచు ఆత్మకూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎంపీపీ, ఎంపీడీవోలను తప్పించి కేసు నమోదు చేయడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సర్పంచుకు జరిగిన అవమానం, వేధింపులకు సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాకాని వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి రాపూరు కృష్ణయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ పుత్తూరు శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శులు చెంబేటి ఉష, ఇండ్ల రమయ్య, యల్లంపల్లి రమేష్, తిరివీధుల సతీష్, ఏకొల్లు వేణు తదితరులు పాల్గొన్నారు.

## కన్నాకు స్వాగతం పలికిన బీజేపీ నాయకులు



**వెంకటాచలం, జనవరి 17, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు కన్నా లక్ష్మీనారాయణకు వెంకటాచలం భాజపా నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. గొలగమూడిలోని భగవాన్ వెంకయ్యస్వామిని కన్నా లక్ష్మీనారాయణ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో భాజపా నాయకులు గొలగమూడికి చేరుకుని కన్నా లక్ష్మీ నారాయణకు స్వాగతం పలికి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిల్లిపాకల పెంచలయ్య, నరేష్ పాల్గొన్నారు.

## మాజీ యంపీ మేకపాటి,ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డిలతో తో నేదురుమల్లి భేటి

**రాపూరు, జనవరి 17 ప్రభాతవార్త** వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు ఛైర్మన్ నేదురుమల్లిరాంకుమార్ రెడ్డి మంగళవారం మాజీ యంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి, ఆత్మకూరు ఏమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిలతో రాపూరు మండలం, వేపినాపి సమీపంలోని పాపకన్ను మధు రెడ్డి నివాసంలో బేటి అయ్యారు. ఇటీవల వెంకటగిరి నియోజకర్గ సమన్వయకర్తగా నేదురుమల్లి రాంకుమార్ రెడ్డిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నియమించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వెంకటగిరి నియోజకవర్గంలో పార్టీని బలపరిచే దిశగా రాంకుమార్ రెడ్డి ఈ భేటిలో మాజీ ఎంపీ మేకపాటి, ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి, రాపూరు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పాపకన్ను మధురెడ్డి, రాష్ట ఫైనాన్స్ కార్పోరేషన్ మేరిగ మురళీధర్ తో సమావేశమై వెంకటగిరి నియోజకవర్గంలో పార్టీ పటిష్టకు తీసుకోవాల్సిన చర్యలు, ప్రధానంగా రాపూరు మండలంలో పార్టీని ఏకతాటిపై తీసుకువచ్చి వైసిపి పార్టీని మరింత బలపరిచి వచ్చే ఎన్నికలలో తిరిగి పార్టీ అభ్యర్ధి గెలుపే లక్ష్యంగా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించినట్లు తెలిసింది. పాపకన్ను వేణగోపాల్ రెడ్డి, దందోలు నారాయణ రెడ్డి, కేతా చిన వెంకురెడ్డి, కేతా అనీల్ కుమార్ రెడ్డి, తదితరలున్నారు.

## 9 మంది సచివాలయ సిబ్బందికి మెమోలు ఇచ్చిన మున్సిపల్ కమిషనర్

**కావలి, జనవరి 17 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని 6,7 సచివాలయాల్ని మంగళవారం కావలి మున్సిపల్ కమిషనర్ బి.శివారెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

ఈ సచివాలయాలలో పనిచేస్తున్న సిబ్బంది డ్రస్ కోడ్ లేకుండా, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మున్సిపల్ కమిషనర్ మండిపడ్డారు. వెంటనే బాధ్యతల్ని విస్మరించిన 9 మందికి ఆయన మెమోలు జారీ చేశారు.

# పేదవాడి సొంతింటి కల సాకారం

**వెంకటాచలం, జనవరి 17, ప్రభాతవార్త:** ప్రతి పేదవాని సొంత ఇంటి కల సాకారం చేయాలనే ఉద్ధేశంతో రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జగనన్న లేఅవుట్‌లను ఏర్పాటు చేసి ఇళ్ల స్థలాలతో పాటు ఇళ్లు నిర్మించే బాధ్యత కూడా తీసుకోవడం చరిత్రలో మరపురానిదని రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. వెంకటాచలంలోని గొలగమూడి రోడ్డు వద్ద ఉన్న జగనన్న లేఅవుట్‌ను మంత్రి మంగళవారం పరిశీలించి పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో బడా బాబులు ప్రభుత్వ భూములను ఆక్రమించి లేఅవుట్‌లు వేసి అమ్ముకున్నారని, వాటి భూములను పెద్దల నుంచి విడిపించి పేదవాని సొంత కల సాకారం చేసేందుకు సీఎం ప్రత్యేక చర్యలు తీసుకున్నారన్నారు. జిల్లాకు కూతవేటు దూరంలో జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న వెంకటాచలం జగనన్న లేఅవుట్‌లు 300 మంది



లబ్దిదారులకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేశారు. గతంలో ఎక్కడ సభ పెట్టినా పట్టాలు ఇచ్చి వెళ్లిపోయేవారని, ఆ పట్టాలు తీసుకుని స్థలం కనిపించక పేదలు కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగే వారన్నారు. ఇలాంటి విధానానికి స్వస్తి చెప్పి లేఅవుట్‌ను ఏర్పాటు చేసి పట్టాను రిజిస్ట్రేషన్ చేయించి నేరుగా లబ్దిదారునికి పట్టా కేటాయించిన ప్రదేశంలోనే నిలబెట్టి వారికి స్థలం చూపించి పట్టాను అందజేయడం మంచి పరిణామమన్నారు. ఇళ్లు నిర్మించుకునే గిరిజనులకు రూ.1.8 కోట్లతో అదనంగా రూ.15వేల సహాయం అందజేశామన్నారు.

పేదలందరూ ఎప్పటినుంచో ఎదురు చూస్తున్న సొంతింటి కల సాకారం చేయడమే ధ్యేయంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యంతో పేదలకు త్వరితగతిన నిర్మాణాలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి నేరుగా జగనన్న కాలనీలో నిర్మాణాలు చేపడుతున్న ఇళ్లను హౌసింగ్ అధికారులతో కలిసి క్షుణ్ణంగా పరిశీలలించి ఎక్కడా కూడా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు నాగరాజు, ఎంపీడీవో సుస్మిత, జెడ్పీటీసీ సభ్యులు సుబ్రహ్మణ్యం, ఉప ఎంపీపీ కనుపూరు కోదండరామిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మందల వెంకటశేషయ్య, నాటకం శ్రీనివాసులు, వేమారెడ్డి రఘునందన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉగాదినాటికి 12 వేల గృహాలు ప్రారంభం

**బుచ్చి జనవరి 17 ప్రభాతవార్త** ఉగాదినాటికి 12 వేల 100 గృహాలను ప్రారంబోత్సవం చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చక్రదర్‌బాబు తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ కట్టుబడిపాళెం గ్రామంలో నిర్మాణంలో ఉన్న జగనన్న ఇళ్లను ఆయన సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా 12 వేలా వంద ఇండ్లను ప్రారంబోత్సవం చేయనున్నట్లు ఆయన తెలిపారు. నిర్మాణంలో ఉన్న ఇండ్లను ఉగాదినాటికి పూర్తి చేయాలని ఆదేశాలు జారి చేసినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో ఉన్న అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తు లబ్దిదారులకు కావలసిన ముడిసరుకులు అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 66 వేలకు పైగా గృహాలను మంజూరు చేసినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు ఇవ్వాలన్నదే ప్రబుత్వం లక్ష్యమని అన్నారు.

ఈకార్యక్రమంలో ఆయన వెంట ఎంపిడిఒ నరసింహారావు, కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డితదితర అధికారులున్నారు.



## పూర్వ విద్యార్ధుల ఆత్మీయ కలయిక



**పొదలకూరు జనవరి 17 ప్రభాతవార్త** పొదలకూరు పట్టణంలోని డిఎస్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం 1982-83 పూర్వ విద్యార్ధులు ఆతీయ్మ కలయిక ఆప్యాయతగా జరిగింది. దేశ విదేశాలలో వివిద రంగాలలో స్థిరపడి ఆత్మీయి కలయిక కోసం ప్రతే యకించి ఒకే చోట బాల్యంలో చదివిన పాఠశాలలో కలుసుకోవడం మరపురాని అనుభూతిగా ఉందని పూర్వపు విద్యార్ధులు ఒకరినికొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. కుటుంబ సభ్యుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆనాడు చదివిన తరగతి గదులను విద్యార్ధులంతా సందర్శించి నాటజ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పట్టణంలో వ్యాపారరంగంలో స్థిరపడిన తరుగు సురేష్ ,చొప్పా వెంకటేశ్వర్ల ఉత్సహంతో పూర్వ విద్యార్ధుల అడ్రస్సులను స్వీకరించి ఎంతో శ్రమించి అందరు కలుసుకునేందుకు వేదికగా పాఠశాలను ఎంచుకొని ఈ ఆత్మీయ కలయికకు ప్రత్యేక కారణమైందంటు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి పూర్వపు విద్యార్ధుల గణిత గురువు సుబ్బరామిరెడ్డిని ఆహ్వానించి సన్మానించి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. పూర్వ విద్యార్ధుల సంఘం తరపున 10 వేలు విలువైన నిత్యావసర సరుకులను నర్సా రెడ్డి కాలనీలో గల వృద్దాశ్రమంలో నిర్వాహకులకు అందజేశారు. అనంతరం పట్టణంలోని ద్వారకామాయి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశం విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుత తామంతా ఇదే పాఠశాలలో తెలుగుమీడియంలో చదివి ఆనాటి గురువులు నేర్పిన విద్యా,క్రమశిక్షణ నేడు వివిధ ప్రభుత్వ శాఖలలో సాఫ్ట్‌వేరు ఇంజనీర్లుగా ,వ్యాపార వేత్తలుగా వివిధ ప్రాంతాలలో మంచి హోదాలో పని చేయడానికి కారణం అయ్యాయని అన్నారు. డిఎస్ఆర్ జడ్పి పాఠశాలకి గౌరవం,గుర్తుంపు తెచ్చేలా పూర్వపు విద్యార్ధులు ఐక్యమై పాఠశాల అభివృద్దికి సిద్దంగా కావాలని ఆకాంక్షించారు.









## ఏటిపండగకు ఘనంగా ఏర్పాట్లు

నెల్లూరు నగరంలోని పెన్నానది తీరాన ఏటి పండగకు అధికారులు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

ఫోటోలు: నందా మాల్యాద్రి

## కోనలో ఆధిలక్ష్మీ అమ్మవారికి ఆస్ధాన సేవ

**పెంచలకోన(రాపూరు), జనవరి 17 ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ ఆధిలక్ష్మీ అమ్మవారికి మంగళవారం ఆస్థాన సేవ నిర్వహించారు. ఈ సందర్బంగా ఉదయం అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ఆస్థాన సేవ, వన మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వేదపండితులు వేదమంత్రోచ్ఛరణలతో శాస్రోక్తంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు కోనకు చేరుకోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి పట్ట మహిషి శ్రీ ఆధిలక్ష్మీ అమ్మవారికి నిర్వహిస్తున్న పూజలలో పాల్గోని అమ్మవారికి పూజలు నిర్వహించారు.





## ఎస్వీపాళెం గ్రామానికి ఆర్టీసి బస్సులు పునరుద్దరించండి



**బిట్రగుంట, జనవరి 17 ప్రభాతవార్త** బోగోలు మండలం సిద్ధవరపు వెంకటేశ్వరపాళెం గ్రామం లోపలకు ఆర్టీసి బస్సు సర్వీసులను పునరుద్దరించాలని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.మండలంలోని ఎస్వీపాళెం గ్రామంలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం 77వ రోజులో భాగంగా ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కరోనా సమయంలో గ్రామంలోకి బస్సులను నిలిపివేశారని ఆ తదుపరి రెండు సంవత్సరాల నుండి ఆర్టీసి సర్వీసులు గ్రామంలోకి రావడం లేదని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే గ్రామస్తుల సమక్షంలో చెరవాణి ద్వారా కావలి ఆర్టీసి డిపో మేనేజర్‌తో మాట్లాడారు. గ్రామంలో విద్యార్థులు, ప్రజలు ఆర్టీసి బస్సులు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్న వైనాన్ని ఆయనకు వివరించి తక్షణమే బస్సు సర్వీసులు పునరుద్ద రించాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే గడపగడపకు వెళ్లి గత మూడున్నర సంవత్సరాలుగా తమ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు,గ్రామ సర్పంచ్ ద్వారం వెంగమ్మ, ఎంపిడివో ఆర్.గోవిందరావు, బిట్రగుంట ఎస్ఐ చినబలరామయ్య, సచివాలయ సిబ్బంది, గ్రామ, మండల పార్టీ నేతలు పాల్గొన్నారు.

## కంప్యూటర్ కోర్సులో శిక్షణ పొందిన వారికి సర్టిఫికేట్లు ప్రదానం

**కావలి రూరల్, జనవరి 17 ప్రభాతవార్త** ప్రియదర్శిని మహిళా మండలి వ్యవస్థాపక అధ్యక్షురాలు షేక్ ఖాదర్‌బీ ఆధ్వర్యంలో నెహ్రూ యువకేంద్రం నెల్లూరు (మినిస్టర్ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా) వారి సౌజన్యంతో 2021-22 సంవత్సరానికి సంబంధించి ఎంఎస్ ఆఫీస్, డిటిపి కంప్యూటర్ కోర్సులో శిక్షణ పొందిన 20 మందికి మంగళవారం కావలి విశ్వశాంతి పాఠశాలలో సర్టిఫికేట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవాధ్యక్షులు ఎస్.కె.ఖాదర్‌బాషా పాల్గొని మాట్లాడారు. ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు ఎస్.కె.ఖాదర్‌బీ ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చురుకుగా చేస్తూ నెహ్రూ యువ కేంద్రం నెల్లూరు వారి ద్వారా ఈ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతీ యువకులకు శిక్షణ ఇచ్చి సర్టిఫికేట్లు పంపిణీ చేయడం హర్షణీయమన్నారు. ఈ సర్టిఫికేట్లు భవిష్యత్‌లో ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు ఎస్.కె.ఖాదర్‌బీ, రహీం ఛారిటబుల్ ట్రస్ట్ అబ్దుల అలీం, హ్యాపీ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘనీబాషా, ఎంపిజె రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఫీ అహ్మద్, జాగో స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు జమీర్, గుడ్‌మెన్ ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు సోమిశెట్టి బ్రహ్మయ్య, టైమ్ టు హెల్ప్ సంస్థ రమేష్, సర్టిఫికేట్లు పొందిన 20 మంది పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన ముద్దులూరి స్మారక సంక్రాంతి క్రీడా పోటీలు



మర్రిపాడు,జనవరి17ప్రభాతవార్త:మండలంలోని చుంచులూరులో బిజెపి సీనియర్ నాయకులు సుబ్బరాజు, వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గత ఆరు రోజులుగా నిర్వహిస్తున్న ముద్దులూరు వెంకటరాజు స్మారక సంక్రాంతి క్రీడా పోటీలు ఎంతో ఘనంగా ముగిశాయి. హోరాహోరీగా జరిగిన క్రికెట్ పోటీల్లో చుంచులూరు గ్రీన్ స్టార్స్ జట్టు మొదటి స్థానంతో విన్నర్స్ ట్రోఫిని సాధించగా రాజుపాళెం జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా రాజుపాళెం జట్టుకు చెందిన షమీర్ ప్రతిభచూపారు. బాల్‌బాడ్మింటన్ లో చుంచులూరు ఎ జట్టు మొదటి స్థానం, చుంచులూరు బి జట్టు ద్వితీయ స్థానం సాధించాయి. బెస్ట్ ప్లేయర్‌గా సుమన్ ఎంపికయ్యారు. అట్టహాసంగా నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవంలో ముఖ్య అతిథులుగా ప్రముఖ కార్డియాలజిస్ట్ శ్రీనివాసరాజు, ఆత్మకూరు సిఐ నాగేశ్వరరావ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే పండుగ అని నేటి సమాజంలో సంప్రదాయాలు, మానవ సంబంధాలుక్రమేణా తగ్గిపోతున్నాయని వాటిని మరళా పెంపొందించాలంటే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం తప్పనిసరన్నారు. మానసిక, శారీరక ఆరోగ్యానికి క్రీడలు ఎంతో అవసరమన్నారు. బిజెపి సీనియర్ నాయకులు సుబ్బరాజు మాట్లాడుతూ పల్లెటూర్లు దేశానికి పట్టుకొమ్మలని సంక్రాంతి పండుగను అందరూ కలసి పల్లెటూరులో సరదాగా జరుపుకోవాలనే ఉద్దేశంతో క్రీడా పోటీలు ఏర్పాటు చేశామన్నారు. ఈ పోటీల నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం క్రికెట్ బాల్‌బ్యాడ్మింటన్, రంగవల్లుల పోటీలు, విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలు, షటిల్ పోటీల్లో విజేతలకు నగదు బహుమతులు , మెమెంటోలు అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా పార్వతీపురం శ్రీను, సింగర్ రూప బృందంచే ప్రదర్శించబడిన జానపద పాటలు, నృత్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో సుబ్బరాజు బంధు మిత్రులు, పలు పార్టీల రాజకీయ పార్టీల నాయకులు, పరిసర గ్రామాల ప్రజలు , క్రీడాకారులు పాల్గొన్నారు .

## శంఖవరంలో సంక్రాంతి సంబరాలు



**వింజమూరు,జనవరి 17ప్రభాతవార్త:** వింజమూరు మండలం శంఖవరంలో సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. కబడ్డీ, క్రికెట్ పోటీలను నిర్వహించారు . పోటీల్లో విజేతలైన వారికి స్థానిక జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి , ఎంపిటిసి సభ్యులు బసిరెడ్డి సుమలతలు బహుమతులను అంద జేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ సంప్రదాయాన్ని, కట్టుబాట్లను కాపాడుతూ ఈ పోటీ లు నిర్వహించడం ఆనందకరమన్నారు. మహిళలను ప్రోత్సహిస్తూ ముగ్గుల పోటీలు, యువతకు ఆదర్శంగా నిలిచేలా కబడ్డీ ,క్రికెట్ పోటీలను నిర్వహించడం ఆనందకరమన్నారు. ప్రతి ఒక్కరూ గెలుపు, ఓటములను సమానంగా భావించాలన్నారు. ఈకార్యక్రమంలో వెలుతుర్ల జయరామిరెడ్డి, లింగాలదిన్నె రవీంద్రరెడ్డి, భూమిరెడ్డి భక్తవత్సలరెడ్డి , గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## క్రీడలతో ఆరోగ్యం

**వింజమూరు,జనవరి17ప్రభాతవార్త:** క్రీడలతో శరీరం ఆరోగ్యంగా ఉంటుందని బుక్కాపురం ఉపసర్పంచ్ కాటం రమణారెడ్డి పేర్కొన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బుక్కాపురంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుండి క్రీడలపట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలన్నారు. గ్రామాల్లో ఉంటున్నవారు ఉపాదికొరకు ఇతర ప్రాంతాలకు వెళ్ళి పండుగవేళ సొంత గ్రామాలకు వచ్చిన సందర్భంగా ఇలాంటి పోటీలు నిర్వహించి వారిలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం ఆనందదాయకమన్నారు. అనంతరం విజేతలైన చంద్రపడియ టీమ్‌కు ప్రథమ బహుమతి, బుక్కాపురం టీమ్‌కు ద్వితీయ బహుమతులు సాధించారు. మొదటి బహుమతి కె.వంశీ, యు. మహేంద్రలు సమకూర్చగా, ద్వితీయ బహుమతిని కాటం రమణారెడ్డిలు సమకూర్చారు. ఈకార్యక్రమంలో క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, జనవరి 17 ప్రభాతవార్త** : కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో మంగళవారం ముక్కనుమ పర్వదినం సందర్భంగా స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులతో పాటు రుత్వికులు సుబ్బయ్యస్వామి, నందకుమార్ స్వామి, జయప్రకాష్‌స్వామిలు ఉన్నారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా జనార్ధనం నాగరాజాచార్యుల కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

## నాగులవెలటూరులో ఎన్‌టిఆర్ వర్ధంతి నేడే

**చేజర్ల,జనవరి17ప్రభాతవార్త:** తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ నందమూరి తారకరామారావు 27వ వర్ధంతి వేడుకలు చేజర్ల మండలం నాగులవెలటూరులో బుధవారం నిర్వహిస్తారని గ్రామ అభివృద్ధి ప్రధాత వేలూరు కేశవచౌదరి పేర్కొన్నారు. ప్రతి ఏటా నాగులవెలటూరులో ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు నిర్వహిస్తున్నామని , అన్నదానం , రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎన్‌టిఆర్ అభిమానులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని ఆయన కోరారు.

## యోగి వేమన జయంతిని విజయవంతం చేయండి



**నెల్లూరుటౌన్, జనవరి 17, ప్రభాతవార్త:** ఈ నెల 19వ తేదీన నిర్వహించే శ్రీ యోగి వేమన జయంతి వేడుకలను విజయ వంతం చేయాలని జిల్లా మైనారిటీ సంక్షేమ, పర్యాటక శాఖ అధికారిణి ఎస్.కనకదుర్గ భవాని పిలుపునిచ్చారు. మంగళవారం ఆమె జిల్లా కేంద్రమైన తన కార్యాలయంలో మాట్లాడుతూ శ్రీ యోగి వేమన జయంతి వేడుకలను ఈ నెల 19వ తేదీ గురువారం నెల్లూరు జిల్లా కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నందు ఉదయం 10 గంటలకు జరుగుతుంద న్నారు. కావున జిల్లా అధికారులు, తెలుగు కవులు, పండితు లు ఈ వేడుకలకు హాజరై విజయవంతం చేయాల్సిందిగా ఆమె కోరారు.

## నేడు పెద్ద దర్గా షరీఫ్ గంధ మహోత్సవం



**నెల్లూరుటౌన్, జనవరి 17, ప్రభాతవార్త:** జిల్లా కేంద్ర మైన నెల్లూరు నగరం చిన్నబజారులోని పెద్ద దర్గా షరీఫ్ ఖ్వాజాపీర్‌సాహెబ్ బందన్‌వాజీ పవిత్ర గంధ మ హోత్సవం ఈ నెల 18వ తేదీ వైభవంగా జరుగుతుం దని నిర్వాహకులు తెలిపారు. బుధ వారం రాత్రి 10 గంటల నుంచి ఫకీర్లు,పీఠాధిపతి, మతపెద్దలు, భక్తు లు ఖాజా పీర్ మఖాన్ నుంచి ఊరేగింపుగా దర్గాకు చేరుకుంటారని పే ర్కొన్నారు. ఈ సందర్భంగా దర్గా వంశీకులు పీఠాధిపతి కె.ఎస్.బాబా సాహెబ్ బందన్‌వాజీ మాట్లాడు తూ ఖాజాపీర్ సమాధికి గంధలే పన ము, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహి స్తారని తెలిపారు. ఈగంధ మహోత్స వానికి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులై గంధము, ప్రసాదములు స్వీకరించాలని తెలిపారు.

## నేడు పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

**కోవూరు, జనవరి 17 ప్రభాతవార్త** : కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలో బుధవారం నుడా నిధులతో నూతనంగా 50 లక్షల వ్యయంతో నిర్మించిన డ్రైన్‌లను కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి చేతలు మీదుగా ప్రార:భించడం జరుగుతుందని మాజీ సీడీసీ చైర్మన్ మండల కన్వీనర్ నలుబోలు సుబ్బారెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ నాడు-నేడు పథకం కింద 24 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన పాఠశాల అదనపు తరగతులు కూడా ఎమ్మెల్యే ప్రారంభిస్తారని, ఈ సందర్భంగా 15 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మాణం చేపట్టబోయే సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన కార్యక్రమాలు కూడా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వలంటీర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

## వవ్వేరు బ్యాంకు చైర్మెన్ పదవి పై మైనార్టీల కన్ను



బుచ్చి **జనవరి 17 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం వవ్వేరు బ్యాంకు చైర్మన్‌గా సూరా శ్రీనివాసులురెడ్డి రాజీనామా చేయడంతో మైనార్టీలు తమకు ఒక్క అవకాశం ఇవ్వాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నా రు.బుచ్చిరెడ్డిపాళెం నగరంలోగాని, మండలంలో గాని తమది బలమైన వర్గం అని మైనార్టీలు చెబుతున్నారు.బిసి వరానికి చెందిన మైనార్టీలకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని పలువురు ముస్లింసోదరులు కోరుతున్నారు.తమకు అవకాశం ఇస్తే మొట్టమొదటతమకు అవకాశం ఇచ్చిన నాయకుల్ని ఎప్పటికి గుర్తించుకుంటామంటు మైనార్టీ నాయకులు అంటున్నారు.

## ఉదయగిరి వైద్యశాలలో వైద్యులు సమయపాలన పాటించాలి



ఉదయగిరి జనవరి 17 ప్రభాతవార్త ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలలో వైద్యులు సిబ్బంది సమయపాలన పాటించేలా చూడాలని కోరుతుమన పౌండేషన్ సిపిఎం ఆద్వర్యంలో మంగళవారం వైద్యాధికారికి వినతి పత్రం అందజేశారు. మెట్టప్రాంతం అయిన ఉదయగిరి నుండి మెరుగైన వైద్యం కోసం వెళ్లాలంటే వంద కిలోమీటర్ల దూరంలో ఉన్న జిల్లా కేంద్రానికి వెళ్లాలనిపేదలు అత్యదిక ఉండే ఈప్రాంతం నుండి జిల్లా కేంద్రానికి వెళ్లడం సాద్యపడే అంశం కాదని ప్రభుత్వ వైద్యశాలలోఉన్న వైద్యులు సమయపాలన పాటించి రోగులకు అందుబాటులో ఉంటే పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని వారు వినతి పత్రం ద్వారా వైద్యాధికారికి తెలియజేశారు.ఈకార్యక్రమంలో మనపౌండేషన్ సభ్యులు బాబు,సిపిఎం పట్టణనాయకులు ఫరూద్దీన్ పాల్గోన్నారు.

## క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలి



వరికుంటపాడు జనవరి 17 ప్రభాతవార్త విద్యార్ధి దశనుండే క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలని బిగ్‌బాస్ ఆదిరెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రమైన వరికుంటపాడులో బుడ్డు లక్ష్మమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో నిర్వహించిన క్రికెట్‌పోటీలలో విజేతలకు ఆదిరెడ్డి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు యువత క్రీడలలో ముందుండాలని అందుకు తగిన విధంగా ట్రస్టు తరపున తన సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.ఈకార్యక్రమంలో అంద్రా పరంధామిరెడ్డి,నీతిష్‌రెడ్డి,మనోహార్, నిఖిల్ విష్ణు,మధు నరేష్ క్రీడాకారులు పాల్గోన్నారు.

## సశ్యరక్షణ చర్యల ద్వారా అధిక దిగుబడులు



**వరికుంటపాడు జనవరి 17 ప్రభాతవార్త** వరి ,పత్తి పంటలలో సశ్యరక్షణ పద్దతులు పాటిస్తే అధిక దిగుబడులు పొందవచ్చునని మండల వ్యవసాయాధికారి కిరణ్ రైతులకు సూచించారు. వరికుంటపాడు ఆర్‌బికె పరిధిలో ఆయన పంటలను పరిశీలించి పత్తిపంటలో ఆకుల చివరపసుపు రంగుగామారి చిన్నవిగా మారుతున్నాయని దీనిని తలమాడు తెగులు అంటారని దీనిని నివారణకు ఎసిటిమాఫ్రిడ్ 2గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని అన్నారు.నీలిరంగు అట్టలు ఏకరానికి 40 పొలంలో అమర్చుకుంటే పలితం ఉంటుందని తెలిపారు.వరిలో ఆకు ముడుత తెగులు నివారణకు కాటాప్‌హైడ్రోక్లోరైడ్ 2 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని అన్నారు.ఈకార్యక్రమంలో విఏఏ చంద్రశేఖర్, రైతులు తదితరులు పాల్గోన్నారు.

## ఏటిపండగకు ఘనంగా ఏర్పాట్లు











## శాస్త్రవేత్తగా శ్రీవివేకానంద ఇంగ్లీషుమీడియం స్కూల్ విద్యార్థిని సుమలత



**బుచ్చి జనవరి 17 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీవివే కానంద ఇంగ్లీషు మీడియం స్కూల్ పూర్వ విద్యార్థిని అక్కలరెడ్డి సుమలత డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీలో బిఎస్‌సి (అన్సర్) హార్టికల్చర్ చదవడం పట్ల పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.2012-2016 ఎంఎస్‌సి ఫ్లోరికల్చర్ మరియు ల్యాండ్‌స్కేప్ ఆర్కిటెక్చర్-జిబి పంత్ యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ టెక్నాలజి పంత్‌నగర్ ఉత్తారాఖండ్‌లో అభ్యసించినందుకు ఆమెకు ఐసిఎఆర్-జెఆర్ఎఫ్ లభించింది.2016-18 సంవత్సరాలకు సంబంధించి ఆమె 2019 సంవత్సరంలో ఫ్లోరికల్చర్ మురి ల్యాండ్ స్కేపింగ్‌లో ఎఐఆర్-1 సీనియర్ రీసెర్చ్ ఫెలోషిఫ్‌ను పొందింది.ఫ్లోరి కల్చర్ మరియు ల్యాండ్‌స్కేప్ ఆర్కిటెక్చర్‌లో ఎఆర్ఎస్-నీట్ అర్హత సాధిం చింది. ఆమె 2018-2019 సంవత్సరానికి డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చరల్ విశ్వవిద్యాలయంలో రాష్ట్ర ప్రవేశ పరీక్షలో మొదటి ర్యాంకు సాధించి డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్ విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ డిగ్రీని కొనసాగిస్తుంది. తానా పరిశోదనలోభాగంగా ఐసిఎఆర్-ఐఐహెచ్ఆర్‌లో బంతిపూలపై పరిశోధన నిర్వహిస్తుం ది.దీనికి ఆమె భారతదేశపు అత్యంత ప్రతిష్టాత్మకమైన ఫెలోషిప్ ఐనాప్రైమ్ మినిస్టర్ ఫెలోషిప్‌ను అందు కుంది. ఆమె ఇటీవల ఎఎస్ఆర్‌బి నిర్వహించిన ఎఆర్ఎస్ పరీక్షలో ఉత్తీర్ణులై వ్యవసాయశాస్త్రవేత్త అయ్యారు. ఈమె తల్లిదండ్రులు అనంతసాగరం మండలం బి అగ్రహారంకి చెందిన ఎ.వెంకటరెడ్డి, తల్లి వెంకటలక్ష్మమ్మ వీరు సాధరణ రైతు కుటుంబానికి చెందిన వారు. శ్రీవివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో శాస్త్రవేత్త సుమలత ఎల్‌కేజి నుండి పదోతరగతి వరకు చదివినట్లు కరస్పాండెంట్ రామసుబ్బారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆమెను పాఠశాల యాజమా న్యం, ఉపాధ్యాయ బృందం ఫోన్‌లో అభినందించారు.

## వైభవంగా పోలేరమ్మ తల్లి గ్రామోత్సవం



**సంగం జనవరి 17 ప్రభాతవార్త** సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలోని పోలేరమ్మ తల్లి గ్రామోత్సవం నిర్వహించారు.పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామి అమ్మవారిని దర్శించుకున్నారు. పోలేరమ్మ ఆలయ వద్ద నుండి సాగిన గ్రామోత్సవమేళతాళాలతో గ్రామ పురవీధులలో సాగింది.వేపమండలతో పసుపు నీళ్ల చల్లకుంటు గ్రామోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా బండాహరి కిషోర్‌రెడ్డి మాట్లాడుతు ఈ సంవత్సం కనుమ పండుగ సందర్భంగా గ్రామస్తుల సహకారంతో ఈ గ్రామోత్సవాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు.ఏటా ఈ గ్రామోత్సవం అమ్మవారి ఆశీస్సులతో గ్రామస్తుల సహకారంతో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.బండా హరికిషోర్‌రెడ్డికి శాలువాలు కప్పి సత్కరించారు.

## యువత సమాజ సేవలో భాగస్వామ్యం కావాలి



**బిట్రగుంట, జనవరి 17 ప్రభాతవార్త** యువత సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. బోగోలు మండలం విశ్వనాధరావుపేట రైల్వే గ్రౌండ్‌లో యంగ్‌లైన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి పోటీలలో విజేతలకు బహుమతుల పంపిణీ కార్యక్ర మంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విశ్వనాధరావుపేట పంచాయతీలో యంగ్‌లైన్స్ గత 54 సంవత్సరాలుగా సంక్రాంతిని పురస్కరించుకొని ఎలాంటి అవాంతరాలు లేకుండా చిన్నపెద్ద తేడా లేకుండా అందరికి ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు పంపిణీ చేసే సంప్రదాయం హర్షించదగ్గ పరిణామమన్నారు. కేవలం పండుగ సందర్భాలలోనే కాకుండా మిగిలిన సమయంలో కూడా యంగ్‌లైన్స్ కమిటీ సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు. బిట్రగుంట క్రీడలకు పుట్టినిల్లు అని ఇక్కడ ఫుట్‌బాల్ క్రీడ ఎంతో ప్రాధ్యానత సంతరించుకుందన్నారు. ఇక్కడి క్రీడాకారులు జాతీయ స్థాయిలో కూడా తమ ఖ్యాతిని ఇనుమడింపజేశారన్నారు. క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆయన తిలకించి నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గండూరు మంజుల, వైసిపి నేతలు పాశం రవీంద్రబాబు, గండూరు శ్రీనివాసులు, గ్రామ ఉపసర్పంచ్ పెండ్లి వెంకటేశ్వర్లు, యంగ్‌లైన్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆదరణ కేంద్రంలో దుప్పట్లు పంపిణీ



**బిట్రగుంట, జనవరి 17 ప్రభాతవార్త** బోగోలు మండలం ముంగమూరు భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో మంగళవారం గుడ్లూరు మాజీ ఎంపిపి కావలి యేసుదాసు తన కుమార్తె స్పందన జ్ఞాపకార్థం నిరుపేదలకు దుప్పట్లు, భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆదరణ కేంద్ర డైరెక్టర్ సింహాద్రిరావు దంపతులు, స్వరూప్‌కుమార్, వెంగళరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి స్థలాలు లీజుకిస్తాం...త్వరపడండి



**కావలి, జనవరి 17 ప్రభాతవార్త** కావలి ఆర్టీసి డిపో పరిధిలోని ఖాళీ స్థలాల్ని లీజుకు ఇస్తామని వ్యాపారస్తులు ముందుకు రావాలని కావలి డిపో మేనేజర్ శ్రీనివాసులు తెలిపారు. కావలి డిపో పరిధిలోని ఉలవపాడు బస్టాండ్ ముందు గల ఖాళీ స్థలాన్ని 15 సంవత్సరాల పాటు లీజుకు ఇచ్చేందుకు టెండర్లు పిలుస్తున్నట్లు ఆయన తెలిపారు. వ్యాపారనిమిత్తం అద్దెకు కావాల్సిన వారు ఫిబ్రవరి 2వ తేదీ లోగా టెండరు ఫారాలను కొనుగోలు చేయాలని తెలిపారు. 3వ తేదీ నెల్లూరులోని ఆర్టీసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యాలయంలో టెండరు దాఖలు చేయాలన్నారు. ఈ స్థలంలో ఎటువంటి వ్యాపారమైనా చేసుకోవచ్చునని, సబ్‌లీజుకు కూడా ఇచ్చుకోవచ్చునన్నారు. ఇతర వివరాలకు డిపోలో సంప్రదించాలని తెలిపారు.

## విజేతలకు బహుమతి ప్రధానం

**వింజమూరు,జనవరి17ప్రభాతవార్త:**వింజమూరు బిసికాలనీలో బిసిసిఎ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల్లోని విజేతలకు బహుమతులు అందజేశారు. ముఖ్య అతిథులుగా సర్పంచ్ నల్లగొండ్ల సృజన, తిప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డి, డాక్టర్ ఐ .వెంకటరమణ, శాస్త్రవేత్త సింహాద్రి, వైసిపి యువజన నాయకుడు గోపిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముగ్గుల పోటీలకు అధికసంఖ్యలో మహిళలు హాజరు కావడం హర్షదాయమని , మన సంప్రదాయం, సంస్కృతి ప్రతిభింభించేలా ముగ్గులు వేయడం శుభపరిణామమన్నారు. ప్రతి సంవత్సరం యూత్ ఎంతో శ్రమతో ఈకార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగించడం అభినందనీయమన్నారు. అనంతరం మొదటి బహుమతి గువ్వాడి హేమలత, ద్వితీయ బహుమతి శ్రావ్య, తృతీయ బహుమతి హరికుమారిలు అందుకున్నారు. ముగ్గులపోటీల్లో పాల్గొన్నవారందరికీ కన్సోలషన్ బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో పల్లా కృష్ణ, మహేంద్ర, సుబ్బారావు, రాము, బిసికాలనీ యువత పాల్గొన్నారు.

## కబడ్డీపోటీ విజేతగా నిలిచిన బుచ్చిరెడ్డిపాళెం జట్టు



**వింజమూరు, జనవరి17ప్రభాతవార్త:** వింజమూరు బాలుర ఉన్నతపాఠశాల క్రీడా మైదానంలో సంక్రాంతిని పురస్కరించుకొని కాకర్లచారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో బుచ్చిరెడ్డి పాళెంకు చెందిన బివిఆర్‌స్పోర్ట్స్ అకాడమీ టీమ్ విజేతగా నిలువగా ,వింజమూరు బిఎంకెఎ కబడ్డీ అసోసి యేషన్ టీమ్ రన్నర్‌గానిలిచింది. సోమవారం సాయంత్రం కబడ్డీపోటీలు ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కాకర్లచారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్ కాకర్ల సురేష్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయక్రీడగా పేరుపొందిన కబడ్డీని ప్రోత్స హించేందుకు నిర్వాహాకులకు తోడ్పాటును అందించానన్నారు. తమ ట్రస్ట్‌ను ఇటీవల ప్రారంభించిన అనంతరం వచ్చిన మొదటి సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నియోజకవర్గంలోని అనేక మండలాల్లో వివిధరకాల క్రీడాపోటీలు , బ్లెడ్ డొనేషన్ కార్యక్రమాలను ఏర్పాటు చేసి ట్రస్ట్ తరపున సహాయ సహకారాలు అందించామన్నారు. క్రీడల వలన యువతకు శారీరక దృఢత వ్వంతోపాటు ఉపాది అవకాశాలుకూడా ఉంటాయన్నారు. విజేతగా నిలిచిన బుచ్చిరెడ్డిపాళెం బివిఆర్ స్పోర్ట్స్ అకాడమికి 40,116రూపాయలు , ట్రోపిని అందించారు. రన్నర్‌గా నిలిచిన విఎంకెఏ కబడ్డీ అసోసియేషన్ టీమ్‌కు 30,116రూపాయలు, ట్రోపిని అందించారు. తృతీయ బహుమతిని విఎంకెఎ-2 , జి.పవన్ ఆర్‌పిక్లబ్ , బుచ్చిరెడ్డిపాళెం టీమ్‌కు 15,116రూపాయలు, కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో కెప్టెన్స్‌గా టి.సందీప్, ఎన్.శిరాజ్, ఎన్.సిద్ధిక్, నిర్వాహకులు నుసం సిద్ధిక్, అప్పసముద్రం వీరబ్రహ్మాచారి, రిఫరీగా నల్లగంగు ప్రభాకర్‌రెడ్డి, వెలుగోటి కృష్ణ, కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు

## మేలు జాతి దేశీయ పశువుల ఉత్పత్తే ధ్యేయం




**కోవూరు, జనవరి 17 ప్రభాతవార్త :** రాష్ట్రీయ గోకుల్ మిషన్ సౌజన్యంతో మేలుజాతి దేశీయ పశువుల ఉత్పత్తే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని డీఎల్‌డీఏ చైర్మన్ విజయ్‌కుమార్ అన్నారు. కోవూరులోని కొత్తూరు గ్రామంలో ఉన్న జిల్లా పశు గణాభివృద్ధి సంఘం కార్యాలయంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ సౌజన్యంతో మొదటి విడతగా ఒక్కో మగ దూడకు 25 కేజీల చొప్పున 4,540 రూపాయల విలువ గల మిశ్రమ దాణాను మంగళవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేలుజాతి పశు ఉత్పత్తి కార్యక్రమంలో భాగంగా ఒక్కో దూడను 20 వేల రూపాయల చొప్పున కొనుగోలు చేసి కృత్రిమ గర్భధారణ అందుబాటులో లేని రైతులకు జిల్లా పశు గణాభివృద్ధి సంఘం ద్వారా 10 ఒంగోలు జాతి మగ దూడలు, 2 ముర్రా జాతి మగ దూడలను ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు. రైతులు సెక్సడ్ స్టార్ట్ సెమన్‌పై ప్రత్యేక దృష్టి సారించి మేలుజాతి పశు ఉత్పత్తిపై తమవంతుగా సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. డీఎల్‌డీఏ ఎగ్జిక్యూటివ్ అధికారి డాక్టర్ సోమయ్య మాట్లాడుతూ రైతులకు అందజేసిన 12 మగ దూడలకు ఒక సంవత్సరం పాటు మిశ్రమ దాణాను అందజేయడం జరుగుతుందన్నారు. ఇందుకు ప్రభుత్వం 9,400 రూపాయలను విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య శస్త్ర చికిత్సకులు డాక్టర్ ఆర్. వసంతరాయలు, డీఎల్‌డీఏ డైరెక్టర్లు మల్లికార్జున, వెంకటరమణయ్య, రైతులు, డీఎల్‌డీఏ సిబ్బంది ఉన్నారు.

## ప్రతి క్రీడాకారుడికి క్రమ శిక్షణ తప్పనిసరి



**కోవూరు, జనవరి 17 ప్రభాతవార్త** : ప్రాథమిక దశ నుంచి ప్రతి క్రీడాకారుడు క్రమశిక్షణతో పాటు క్రమం తప్పని శిక్షణ అవసరమని , దీనివలన ప్రావీణ్యం కలిగిన క్రీడాకారులుగా తయారవుతారని కోవూరు మండల ఉపాధ్యక్షుడు శివుని నరసింహులురెడ్డి తెలిపారు. కోవూరులోని మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో గత మూడు రోజులుగా పెద్ది ప్రభావతి మెమోరియల్ ఆధ్వర యంలో మూడు మండలాల స్థాయిలో నిర్వహిం చిన షటిల్ పోటీలు మంగళవారం తెల్లవారుజామున ముగిశాయి. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుడు గెలుపు ఓటమిలను సమానంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. గ్రామీణ స్థాయిలో క్రాడాకారులను వెలికి తీసేందుకు ఇటీవల ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లక్షలాది రూపాయలు వ్యయం చేసి క్రీడా సంబరాలను నిర్వహించడం జరిగిం దన్నారు. ప్రతి విద్యార్థి కేవలం చదువే కాకుండా క్రీడల పట్ల కూడా ప్రత్యేక చొరవ చూపాలన్నారు. దీని వలన వారి మేదస్సు మరింత మెరుగు పడుతుందని సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసం కలిగించడమే కాకుండా దేహదారుఢ్యాన్ని పెంపుదల చేసేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రానున్న రోజుల్లో ఈ పోటీలను జిల్లా స్థాయిలో నిర్వంహించేలా చర్యలు



తీసుకోవాలని నిర్వాహకులను కోరారు. అందుకు అవసరమైన సహాయ సహకారాలను తమవంతుగా అందించేందుకు ఎల్లవేళలా ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పెద్ది మారుతి నాగార్జున, నవీన్‌రెడ్డి, అవినాష్‌రెడ్డిలు పలు విషయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపైర్లుగా నిరంజన్, దయాకర్, శ్రీనివాసులురెడ్డిలు వ్యవహరించారు.

- విజేతలు వీరే..కోవూరులోని మండల పరిషత్ ప్రాంగణంలో గత మూడు రోజులుగా నిర్వహించిన షటిల్ పోటీల్లో విజేతలకు వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి చేతుల మీదుగా బహుమతులను పంపిణీ చేశారు. ప్రథమ బహుమతి జోసఫ్, నూతన్ జట్టు కైవసం చేసుకోగా.. వారికి 10,116లు, మెమెంటో , మెడల్స్ పంపిణీ చేశారు. ద్వితీయ బహుమతి నాని, శ్రీకాంత్ జట్టు కైవసం చేసుకోగా వారికి 8,116లు, మెమెంటో, **మెడల్స్..** మూడవ బహుమతి సాధించిన అవినాష్, మస్తాన్‌లకు 6,116లు, మెమెంటో, మెడల్స్.. నాల్గవ బహుమతి సాధించిన పవన్‌సాయి, ఆమన్ జట్టుకు 4,116లు, మెమెంటో, మెడల్స్.. ఐదవ బహుమతి సాధించిన హనూక్, అజయ్‌కు 2,116లు, మెమెంటో, మెడల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో




## అర్హత కలిగిన ప్రతి గ్రూపుకు రుణాలు అందించాలి



**కోవూరు, జనవరి 17 ప్రభాతవార్త :** బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లించడమే కాకుండా రికార్డు నిర్వహణ పారదర్శకంగా ఉన్న ప్రతి గ్రూపుకు రుణాలు అందించేలా వీవోఏలు ప్రత్యేక దృష్టి పెట్టాలని వెలుగు ఏపీఎం వెంకటస్వామి అన్నారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయంలో మంగళవారం వీవోఏలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా ఎస్టీ గ్రూపులను గుర్తించి వారి జీవనోపాధులను మరింత మెరుగు పరచేందుకు రుణాలు అందించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వీవోల వారీగా సమీక్షించారు.

## ఫేస్ యాప్‌తో కార్యాలయాలు కళకళ



**కోవూరు, జనవరి 17 ప్రభాతవార్త** : రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం నుంచి ప్రవేశపెట్టిన ముఖాదారిత యాప్ సేవలను ప్రతి ఉద్యోగి తప్పక వినియోగించుకోవాలని ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో మంగళవారం ఉదయం 10 గంటల కల్లా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఉద్యోగస్తులతో కళకళలడాయి. పలు కార్యాలయాల్లో ఆశించిన మేర నెట్ సరఫరా దొరకకపోవడంతో ఇబ్బందులు పడుతూ కార్యాలయాల వెలుపలికి వచ్చి ముఖాదారిత యాప్ కోసం కుస్తీలు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం సచివాలయ ఉద్యోగులు మాత్రం యదావిధిగా గతంలో మాదిరిగానే అటెండెన్స్ వేసుకునేలా ప్రస్తుతం ప్రభుత్వం అవకాశం కల్పించింది. మొత్తం మీద తొలి రోజు పలు శాఖల ఉద్యోగులు అవస్థలకు గురయ్యారు.

## ఉత్సాహంగా స్లో బైక్ రేస్ పందేలు

**కోవూరు, జనవరి 17 ప్రభాతవార్త** : కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో ముక్కనుమ సందర్భంగా పోలేరమ్మ యూత్ ఆధ్వర్యంలో దేవస్థాన ప్రాంగణంలో స్లో బైకరేస్‌ను నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన విజేతలకు నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ గండవరపు నాగార్జున రెడ్డి బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలేరమ్మ యూత్ వినూత్నంగా తొలిసారిగా ఈ ప్రాంగణంలో స్లో బైక్ రేస్‌ను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇటువంటి పోటీలను తరచుగా నిర్వహించేలా నిర్వాహకులు తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దారెడ్డి శ్రీహరిరెడ్డి, దంపూరు అమర్నాథ్‌రెడ్డి, తిరుమూరు విజయ్‌కుమార్‌రెడ్డి, సునీష్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, శ్రీనివాసులు, కొల్లా సునీల్‌రెడ్డి, రవి, శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

## లెజెండరీ మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి



**నెల్లూరు జనవరి 17, ప్రభాతవార్త-వైద్యం** ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా రక్తదానం చేసి విలువ కట్టలేనంత ఆపదలో ఉన్న ప్రాణాలకు రక్తాన్నిచ్చి మనకు తెలియని ఎంతోమంది ప్రాణాలను కాపాడాలని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్‌అజీజ్ పిలుపునిచ్చారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో మంగళవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీముఖ్యమంత్రి నందమూరి.తారకరామారావు వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం జిల్లా టీడీపీ కార్యాలయంలో నిర్వహిస్తున్న లెజెండరీ మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలన్నారు.
ప్రతి డివిజన్‌లో అధికశాతం రక్తదానం చేయాలన్నారు. అలాగే ప్రతి డివిజ న్‌లో ఎన్టీఆర్ వ ర్ధంతి కార్యక్రమాన్ని చేపట్టి, అన్నదాన వితరణ చేయా ల న్నారు. ఉదయం 9 గంటల నుంచి జిల్లా టీడీపీ కార్యాల యంలో ఈ కార్యక్ర మం ప్రారంభ మవు తుందన్నారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జన్ని. రమణయ్య, సాబీర్‌ఖాన్, ఊరందూరు.సురేంద్రబాబు, ఎ.శైలేంద్రబాబు, పెంచలనాయుడు, మేకల. నరేంద్రరెడ్డి, కంటేసాయి, జలదంకి.సుధాకర్, శ్రీనివాస్ యాదవ్‌లు పాల్గొన్నారు.

